ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

మోబీ ఫ్లెక్సీని దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు, జూలై 27: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సంచు సంతోష్, సోమ రాజశేకర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన మోదీ అనేక హామీలు ఇచ్చారని, రాష్ట్రంలో తమ పార్టీ తరపున 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేయడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సరికాదన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినా పార్లమెంట్‌లో మాట్లాడని బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రాము, రోజా ప్రభుదాస్, గజానంద్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్‌రెడ్డి, కొమరయ్య, శ్రావణ్ కుమార్, వరప్రసాద్, ఉష పాల్గొన్నారు.

బడ్జెట్‌ను నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మ దహనం

సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

తొర్రూరు, జూలై 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ శనివారం తొర్రూరులోని అన్నారం రోడ్డు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటాన్ని దహనం చేయడం సిగ్గుచేట్టన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజల దృష్టిని మరల్చేందుకు కుయుక్తులు పన్నుతున్నాని ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పాలకుర్తి నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించిందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు పల్లె కుమార్, రంగు రాములు, బొచ్చు సురేశ్, పైండ్ల రాజేశ్, గడల శేఖర్, గట్టు రాంబాబు, గట్ల భరత్, ఆర్ రాజకుమార్, నవీన్, రవి, రాజు, సంతోష్, సందీప్, శివ, నవీన్, శ్రీనాథ్, రాజేందర్, భాస్కరాచారి, భాస్కర్‌నాయక్, సందీప్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య

వెంకన్న (ఫైల్)

తొర్రూరు, జూలై 27: ఆర్థిక ఇబ్బందులతో గ్రామ పంచాయతీ కార్యదర్శి పేర్ల వెంకన్న (32) బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై జగదీశ్ కథనం ప్రకారం.. తొర్రూరు పట్టణానికి చెందిన చిన్నభిక్షం– గండమ్మ దంపతుల కుమారుడు పేర్ల వెంకన్న దంతాలపల్లి మండ లం లక్ష్మీపురంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ క్రమంలో బావి వద్దకు వెళ్లి తన సోదరుడికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలుపగా, వెంటనే విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. అనంతరం వెంకన్న కోసం వెతకగా కంతాయపాలెం రోడ్డులోని వ్యవసాయ బావి వద్ద చెప్పులు కనబడడంతో పోలీసులకు తెలిపాడు. గజ ఈతగాళ్లతో బావిలో నీటిని మోటర్ల సహాయంతో తోడుతూ గాలించగా, వెంకన్న మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. మృతుడి భార్య లక్ష్మి ఏడు నెలల గర్భిణి, రెండేళ్ల కుమార్తె హర్షిత ఉన్నారు. వెంకన్న భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'కలాం' ఆశయ సాధనకు కృషి చేయాలి

డోర్నకల్, జూలై 27: భారత రత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. శనివారం కలాం వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ అవరణలో ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. యువత కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రపతిగా, సైంటిస్టుగా దేశానికి కలాం ఎనలేని సేవలు అందించారన్నారు. వార్డు కౌన్సిలర్లు బాసిక అశోక్, జర్పుల వీరన్న, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

కలాం స్ఫూర్తిని కొనసాగించాలి

ఇనుగుర్తి: అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన బాటలో నడవాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్‌లు డీ రామ్మూర్తి, బీ చంద్రయ్య, జీ నాగన్న, పీ శ్రీనివాస్, జీ దేవేందర్, కట్టయ్య, మంగ్యానాయక్, సూర్యనాయక్, బీ మనోజ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

WANTED

★ Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.
NTW-314856

FOR SALE

★ Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-00

HEALTH CARE

★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర: 6281476205, 9440325526
KMM-11867

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

కలెక్టర్‌కు విన్నవించిన బీఆర్ఎస్ నేతలు

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు, జూలై 27: తొర్రూరు మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గత ప్రభుత్వంలో స్పెషల్ డెవలప్‌మెంట్, టీయూఎఫ్ఐడీఎస్ నుంచి రూ.90కోట్ల నిధులు మంజూరు చేయించగా, టెండర్లు పూర్తయినా పనులు నత్తనడకన సాగుతున్నాయని, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వెళ్లి అభివృద్ధి పనుల తీరుపై వివరించి వినతిపత్రం అందజేశారు. మొదటి విడుతలో టీయూఎఫ్ఐడీసీ నుంచి మంజూరైన రూ.20కోట్ల అభివృద్ధి పనులు పూర్తికాగా, రెండో విడుతలో మంజూరైన రూ.20కోట్ల నిధుల్లో రూ.11.25 కోట్లతో మాత్రమే పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన రూ.8.75కోట్లతో చేపట్టాల్సిన వరంగల్ ప్రధాన రహదారిపై రోడ్డు డివైడర్, ఆడిటోరియం నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మహబూబాబాద్‌కు వచ్చిన సందర్భంలో జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీకి ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.25కోట్ల నిధులు మంజూరు చేయగా, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మాత్రమే కొనసాగుతున్నాయని, విద్యుత్ సమస్యల పరిష్కారానికి కేటాయించిన రూ.72.60లక్షలతో చేపట్టాల్సిన పనులు, మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణకు రూ.2.08 కోట్ల నిధులతో వాహనాల కొనుగోలు వంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అప్పటి మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూరుకు వచ్చిన సందర్భంలో మంజూరు చేసిన రూ.25 కోట్లతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, తొర్రూరు పెద్దచెరువు కట్ట అభివృద్ధి, మున్సిపల్ నూతన భవనం, డంపింగ్‌యార్డు నిర్మాణం వంటి పనుల్లో కొన్నింటికి టెండర్ల ప్రక్రియ పూర్తయినా పనులు ప్రారంభం కాలేదని, మరికొన్ని పనులకు టెండర్లు నిర్వహించాల్సి ఉందన్నారు. అప్పటి మంత్రి హరీశ్‌రావు తొర్రూరుకు వంద పడకల దవాఖాన మంజూరు చేయగా, అన్నారం రహదారిలోని దేవాదాయ శాఖ భూముల్లో దవాఖాన నిర్మాణానికి మాజీ మంత్రి దయాకర్‌రావు ప్రయత్నాలు చేశారని, ఎన్నికల కారణంగా పనులు ప్రారంభం కాలేదన్నారు. దుబ్బతండా సమీపంలో చెర్లపాలెం రహదారిలో నిర్మించిన 280 డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించాలని, తొర్రూరు మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, కౌన్సిలర్ శంకర్, నాయకులు జైసింగ్, నాగరాజు, మణిరాజు, జంపా, దామోదర్‌రెడ్డి, భూపతి, బాలు, కుమారస్వామి, వినయ్, శేఖర్, నరేశ్ ఉన్నారు.

తైక్వాండో, కరాటేలో గోల్డ్ మెడల్

కేసముద్రం, జూలై 27: మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన కందాల వర్షిని, తోకల సౌమ్య తైక్వాండో, కరాటేలో గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ శనివారం తెలిపారు. ఈనెల 21న హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్–12 విభాగంలో జాతీయస్థాయి తైక్వాండో, కరాటే పోటీల్లో వర్షిని, సౌమ్య పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ యాకాంతంగౌడ్, ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, ఉపాధ్యాయులు ఇమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి, విద్యార్థులు అభినందించారు.

'ర్యాగింగ్'తో భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత

నెల్లికుదురు, జూలై 27: విద్యార్థులు ర్యాగింగ్‌లకు పాల్పడి కేసుల పాలై తమ భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్ట సరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, మండల మయూరి సమాఖ్యలో శుక్రవారం మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. విద్యార్థులు సోషల్ మీడియాకు దాసోహం కాకుండా మంచిని మాత్రమే స్వీకరించాలన్నారు. సెల్‌ఫోన్‌లు అనవసర పనులకు వినియోగించి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఎస్సై సీహెచ్ రమేశ్‌బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కవిరాజ్, సమాఖ్య అధ్యక్షురాలు కవిత, సీఏలు, వీవోఏలు,ఏపీఎం వరదయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం, తీగల మరమ్మతు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

తీగలను సరిచేస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది

డోర్నకల్, జూలై 27: ఉయ్యాలవాడ సమీపంలోని మున్నేరు వాగు పక్కన రైతు నున్న మల్లికార్జున్ పొలం వద్ద విద్యుత్ స్తంభం, తీగలను సిబ్బంది సరిచేశారు. పొలంలో విద్యుత్ స్తంభం ఒరిగి, తీగలు ప్రమాదకరంగా ఉండడంతో 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం' శీర్షికన శనివారం కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ స్తంభం, తీగల మరమ్మతు చేపట్టారు. ఈ సందర్భంగా రైతు మల్లికార్జున్, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

డోర్నకల్, జూలై 27: విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని మన్నెగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం విత్తనాల సుధాకర్ అన్నారు. శనివారం పాఠశాలలో శిక్షా సప్తాహ్‌లో భాగంగా పౌష్టికాహార దినం నిర్వహించారు. తొలుత జొన్న రొట్టెలు, కుడుములు, పల్లిపట్టీలను ఇంటి వద్ద తయారు చేసుకొని వచ్చి, పోషక విలువలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు హచ్య, ప్రశాంతి, విజయకుమారి, నర్సయ్య, లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అరుణ, కపిల్ పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో..

మహబూబాబాద్ రూరల్: పర్యావరణమే జీవితానికి ఆధారమని కేంద్రీయ విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్ అన్నారు. శనివారం విద్యాలయంలో శిక్షా సప్తాహ్‌లో భాగంగా ఏకో క్లబ్, వనమహోత్సవం నిర్వహించారు. ఎన్ఈపీ విద్యా రంగంలో మంచి మార్పులు, ఆవిష్కరణలు తీసుకొచ్చిందన్నారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలి

తొర్రూరు, జూలై 27: ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి డ్రైవర్లకు సూచించారు. ప్రమాదరహిత వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, మెకానిక్‌లను డీఎం సత్కరించి మాట్లాడారు. శ్రావణమాసాన్ని దృష్టిలో పెట్టుకుని బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉన్నదని, బస్సులు కండిషన్‌లో ఉండేలా మెకానిక్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. ఏఈ విజయ్, ఎస్‌టీఐ రజిత, కంట్రోలర్ ఆర్ఎస్ కుమార్, సూపరింటెండెంట్ మల్లయ్య, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి'

డోర్నకల్, జూలై 27: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని గొల్లచర్లలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో పేదలకు మొండి చెయ్యి చూపించాయ న్నారు. ఈ నెల 29న బయ్యారంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలన్నారు. గ్రామ కార్యదర్శి సైదులు, వెంకట్రాములు, వీరలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లాలో గంజాయిని పూర్తిగా నిర్మూలించాలి

మండలిలో సర్కారుకు ఎమ్మెల్సీ రవీందర్‌రావు సూచన

శాసన మండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, జూలై 27: 'మానుకోట జిల్లా ఎక్కువ శాతం గిరిజనులు నివసించే ప్రాంతం. ఇక్కడికి ఇతర ప్రాంతాల నుంచి విపరీతంగా గంజాయి, నల్లబెల్లం సరఫరా అవుతోంది. దీని వల్ల కళాశాల విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని, జిల్లాలో గంజాయిని పూర్తిగా నిర్మూలించాలని' ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శనివారం శాసన మండలిలో ఆయన మాట్లాడారు. జిల్లాకు సరిహద్దుగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో సంబంధాలు ఎక్కువగా ఉన్నాయని, రైళ్ల ద్వారా సైతం గంజాయి సరఫరా అవుతోందన్నారు. వీటి వల్ల విద్యార్థులు చెడుమార్గంలో నడుస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతారని, విద్యార్థులు మంచి ప్రవర్తనలో నడిచేలా, గంజాయిని నిర్మూలించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేయాలన్నారు. గుడుంబా వల్ల యువకులు సైతం జీవితాలను నాశనం చేసుకుంటున్నారని గుడుంబాను లేకుండా చూడాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు రెడ్యా పరామర్శ

దంతాలపల్లి:విజయ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

దంతాలపల్లి, జూలై 27: మండలంలోని వేములపల్లి, పంతులుతండా, దంతాలపల్లి గ్రామాల్లో బాధిత కుటుంబాలను శనివారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. వేములపల్లికి చెందిన నాగిరెడ్డి మోక్షిత్‌రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హనుమకొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పంతులుతండాకు చెందిన బానోత్ నరేశ్, దంతాలపల్లికి చెందిన నాయిని విజయ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వొలాద్రి ఉమామాల్లారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, కిశోర్‌కుమార్, కిషన్‌నాయక్, కృష్ణారెడ్డి, సోమేశ్వర్, సురేశ్, రాము, యాకయ్య, గణేశ్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

చిన్నగూడూరు(మరిపెడ)లో..

చిన్నగూడూరు(మరిపెడ): మండలంలోని యల్లంపేటకు చెందిన మాజీ సర్పంచ్ నలబోతు మల్లయ్య కుమారుడు వెంకన్న అనారోగ్యంతో శనివారం మృతి చెందగా, పార్థివదేహంపై మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్, మహేశ్, ఆయూబ్ పాషా తదితరులు ఉన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీ సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్, జూలై 27: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదివాసీ నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పసుల బుచ్చయ్య అన్నారు. శనివారం హైదరాబాద్ మినిస్టర్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కొన్ని కులాల విభజన జరిగినప్పుడు 7వ నంబర్‌లో ఉన్న నాయకపోడు తెగను గోండు తెగలో కలపడంతో తీవ్ర అన్యాయం జరుగుతోందని, తిరిగి యథావిధిగా ఉండేలా చూడాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మానుకోట జిల్లా అధ్యక్షుడు పులి శ్రీను, వీరస్వామి, దబ్బా శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

కొత్తగూడ: ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిద్ధబోయిన భిక్షం, ఉద్యోగుల సంఘం నాయకులు ముడిగే రాంచందర్, చుంచ మహేందర్, తుడుందెబ్బ నాయకులు అలెం జంపయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎరువుల కొనుగోలుకు ఆధార్‌కార్డు తప్పనిసరి : ఏవో

చిన్నగూడూరు(మరిపెడ), జూలై 27: రైతులు ఎరువుల బస్తా కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలని మండల వ్యవసాయాధికారి వీరాసింగ్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో మరిపెడ మండల పర్టిలైజర్స్, ఫెర్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా, ఏవో ప్రారంభించి మాట్లాడారు. రైతులు పంటల సాగులో ఏవోల సలహాలు, సూచనలు పాటిస్తే అధిక దిగుబడి పొందవచ్చన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి హరీశ్, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ అంబరీష, కోశాధికారి సురేందర్ ఉన్నారు.

'నల్లకుంట చెరువు భూములను కాపాడాలి'

మహబూబాబాద్ రూరల్, జూలై 27 : మండలోని బేతోలు శివారు రెవెన్యూ పరిధిలోని నల్లకుంట చెరువు భూములను కాపాడలని బేతోలు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సిరికొండ కృష్ణయ్య, కార్యదర్శి వెంకన్న అన్నారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. రజాలిపేటకు చెందిన కొందరు 235 సర్వే నంబరు గల నల్లకుంట భూములను ఆక్రమించేంకు ప్రయత్నం చేస్తున్నారని, ట్రాక్టర్లతో మట్టిని తీసుకొచ్చి చెరువును పూడ్చుతున్నట్లు తెలిపారు. వెంటనే వారిపై క్రినమిల్ కేసులు పెట్టాలని కోరారు. నాగమల్లు, యాకయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వీధి కుక్కలకు ఆవాసం ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 27: పట్టణంలోని వీధి కుక్కలకు ఆవాసకేంద్రం ఏర్పాటు చేయాలని మున్సిపల్ వైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం కౌన్సిలర్లతో కలిసి కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కొన్ని రోజులుగా పట్టణంలో వీధి కుక్కల బెడద పెరిగిందని పిల్లలు, మహిళలు ఇబ్బంది పడుతున్నారని, వాటికి ఆవాసం ఏర్పాటు చేసి వేస్టేడ్ ఫుడ్ అందించేలా చూడాలన్నారు. కాగా, మున్సిపల్, వెటర్నరీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపినట్లు పేర్కొన్నారు. బుచ్చి వెంకన్న, శ్రీను, శంకర్, శ్రీనివాస్, శివ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

కేసముద్రం, జూలై 27: కేసముద్రం విలేజి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం కుర్ర హరినాథ్ శనివారం ప్లేట్స్, గ్లాసులు అందించారు. హరినాథ్ ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా ఆయన తల్లిదండ్రులు భాగ్యమ్మ–కొమురయ్య జ్ఞాపకార్థం ప్లేట్స్, గ్లాసులు అందించారు. ఉపాధ్యాయులు గుండు సురేందర్, భాస్కర్, వీసం నరసయ్య, హేమలత ఉన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి : పీఆర్టీయూ

పీఆర్టీయూ సభ్యత్వం ఇస్తున్న బద్రినారాయణ

డోర్నకల్, జూలై 27: ప్రభుత్వం 50శాతం ఫిట్‌మెంట్తో పీఆర్సీని వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ అన్నారు. శనివారం ముల్కలపల్లి, చిల్కోడు జడ్పీహెచ్ఎస్‌లో మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు అధ్యక్షతన పీఆర్టీయూ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా బద్రినారాయణ మాట్లాడుతూ బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. జీవో ఎంఎస్ నంబరు 11,12 సవరిస్తూ బీఈడీ అర్హులైన ఉపాధ్యాయులకు పీఎస్ హెచ్ ఎంగా ఉద్యోగోన్నతి అవకాశం కల్పించాలన్నారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీశ్‌రెడ్డి, మండల అధక్షుడు వెంపటి సీతారాములు, మండల ప్రధాన కార్యదర్శి డీఎస్ వినోద్‌కుమార్, శ్రీధర్, ప్రభుదాసు, బాలాజీ, అంగోత